క్లుప్తంగా

చండూరులో స్వచ్ఛత ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, మహిళలు

చండూరు : మున్సిపల్ కేంద్రంలో కమిషనర్ ఎండీ ఖాజా మొయిజుద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత మషాల్ మార్చ్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తోకల వెంకన్న, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, టీఎంసీ ఎస్.సరిత, ఈఈ అరవింద్‌రెడ్డి, నాయకులు దోటి వెంకటేష్‌యాదవ్, అనంత గిరిధర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

షర్మిల అరెస్టును ఖండించాలి

చిట్యాల : ఉస్మానియా ఆస్పత్రి పరిశీలనకు వెళ్తున్న వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలను పోలీసుల అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని వైఎస్సార్‌టీపీ నకిరేకల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పోకల అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉస్మానియా ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.

గురుకుల విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

నల్లగొండ : చర్లపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మంగళవారం నెహ్రూ యువకేంద్రం, మెగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెరియర్ గైడెన్స్ వర్క్‌షాప్‌ను ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఘనశ్యాం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిగ్రీ తర్వాత ఉండే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ ప్రవీణ్‌సింగ్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల, ఆచార్య ఎస్ సుదర్శన్, విష్ణు, సీజీసీ కో ఆర్డినేటర్ అన్నపూర్ణ, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌కె సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



మాట్లాడుతున్న సహకార సంఘం చైర్మన్ బాలం నర్సింహ

మర్రిగూడ : రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలని సహకార సంఘం చైర్మన్ బాలం నర్సింహ అన్నారు. మంగళవారం మండలంలోని శివన్నగూడ రైతు సేవా సహకార సమితి సంఘం 57వ సర్వసభ్య సమావేశం చైర్మన్ బాలం నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రుణాలను సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వ రాయితీలకు అర్హులు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎండీ హరీశ్, మనోహర్‌రావు, యాదగిరిరావు, మధు, వెంకటేష్ పాల్గొన్నారు.

వీడ్కోలు వేడుకలు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య, ఏఓ సురేష్, సరిత పాల్గొన్నారు.

ఆరోగ్య గ్రామాలుగా మార్చడమే లక్ష్యం

రామగిరి(నల్లగొండ) : ఆరోగ్య గ్రామాలుగా మారడమే స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యమని గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని అన్నారు. బుధవారం తిప్పర్తి మండలంలోని మర్రిగూడలో స్వచ్ఛ భారత మిషన్ శిక్షణలో భాగంగా రెండో రోజు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ ఆమె వారు మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణం, వ్యర్థాల నిర్వహణపై ప్రధానంగా దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్యంపై దృష్టి కేంద్రీకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, ఏపీఎం శ్రీదేవి, సర్పంచ్ సతీష్, వనపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీఆర్డీఓ కాళిందిని, బీఆర్ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి

బరిలో దిగితే పతకాల పంటే..

- క్రీడల్లో రాణిస్తున్న ఎన్జీ కళాశాల విద్యార్థులు
- అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ నాగార్జున ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. ఒకవైపు చదువుకు ప్రాధాన్యత ఇస్తూనే ఆటల పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. అన్నిరకాల క్రీడల్లో ఎన్జీ కళాశాల విద్యార్థులు రాణిస్తూ అనేక పతకాలు సాధిస్తూ కళాశాలకు మంచి గుర్తింపు తెస్తున్నారు.

ఆట ఏదైనా పతకాలు సొంతం..

క్రీడ ఏదైనా ఎన్జీ కళాశాల విద్యార్థులు బరిలోకి దిగారంటే కచ్చితంగా పతకం సాధించాల్సిందే. కళాశాలలో విశాలమైన క్రీడా మైదానం ఉంది. క్రీడలపై ఆసక్తి కనబరిచే విద్యార్థులకు ఈ మైదానంలోనే ఫిజికల్ డైరెక్టర్ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ క్రీడలు ఆడుతూ ఎన్జీ కళాశాల పేరు ప్రఖ్యాతులు చాటుతున్నారు.

అంతర్జాతీయ స్థాయిలో ఎన్జీ విద్యార్థులు...

థాయ్‌లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ బీచ్ వాలీబాల్ జట్టుకు వి.ఐశ్వర్య కెప్టెన్‌గా వ్యవహరించింది.

జాతీయ స్థాయిలో..

కె. కోటేశ్ ఉత్తరాఖండ్‌లో జరిగిన 48వ జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్నాడు. ఎన్జీ కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో 8 క్రీడల్లో పతకాలు సాధించారు. అదేవిధంగా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్స్‌లో 15 క్రీడల్లో పతకాలు సాధించారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో జరిగిన అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో 18 రకాల క్రీడల్లో పతకాలు సాధించారు.



అంతర్ కళాశాల బాస్కెట్ బాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన పురుషులు, మహిళల జట్లు

9వ తరగతి నుంచి ఆడుతున్నా



9వ తరగతి నుంచే కబడ్డీ ఆడుతున్నా. మా గ్రామంలో కబడ్డీ క్రీడాకారులను చూసి క్రీడ పట్ల ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం గచ్చిబౌలి స్పోర్ట్స్ హాస్టల్‌లో కబడ్డీ శిక్షణ పొందుతున్నా.

–కుంటిగొర్ల కోటేష్‌యాదవ్, కబడ్డీ క్రీడాకారుడు

ఇంటర్నేషనల్ జట్టులో ఆడతా



ఎన్జీ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నా. ఇంటర్నేషనల్ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో ఇండియా జట్టు తరపున ఆడాలనేది నా చిరకాల కోరిక. ఇప్పటివరకు 13 స్టేట్ మీట్‌లు, 2 నేషనల్ మీట్‌లు ఆడా. ప్రస్తుతం నల్లగొండ జూనియర్ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తున్నా.

–ఎస్‌కే.యూసుఫ్, హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు

గర్వంగా ఉంది



నా తల్లిదండ్రుల సహకారంతో క్రీడల్లో రాణిస్తున్నా. గురువుల ప్రోత్సాహంతో బీచ్ వాలీబాల్ ఆటపై ఆసక్తి పెరిగింది. ఇంటర్నేషనల్ బీచ్ వాలీబాల్ పోటీల్లో ఇండియా జట్టు తరపున ఆడా. ఇండియా జట్టులో స్థానం సంపాదించడం చాలా గర్వంగా ఉంది.

–వి.ఐశ్వర్య, బీచ్ వాలీబాల్ క్రీడాకారిణి

ఆర్మీ ఉద్యోగం చేస్తా



ఆర్మీలో ఉద్యోగం చేయాలనేది నా చిరకాల స్వప్నం. అండర్-23 మెన్ ఓపెన్ కేటగిరి 800 మీటర్లు, 1500 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించా. ఆలిండియా నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొన్నా. ఇండియా నుంచి అథ్లెటిక్స్‌లో పాల్గొనాలని ఉంది.

–ముదుసు విఘ్నేష్‌యాదవ్, అథ్లెటిక్స్ క్రీడాకారుడు

క్రీడలపై ఆసక్తి ఉన్న వారికి ప్రత్యేక శిక్షణ..



క్రీడలపై ఆసక్తి కనబరిచే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. క్రీడాకారులకు కావాల్సిన క్రీడా సామాగ్రి అందుబాటులో ఉంది. కాలేజీకి చెందిన విద్యార్థులు ఇంటర్నేషనల్, నేషనల్, స్టేట్ మీట్‌లలో పాల్గొని అనేక పతకాలు సాధించారు.

–కదారి మల్లేష్, ఫిజికల్ డైరెక్టర్

సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలి

- జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి



చిట్యాల : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు జ్ఞాపిక అందజేస్తున్న స్థానిక నాయకులు

చిట్యాల : రాష్ట్రంలో సంపదను పెంచి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న సీఎం కేసీఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి కోరారు. చిట్యాలలో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి సహకరించడం లేదని ఆరోపించారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇంటి స్థలాలున్న నాలుగు వేల మందికి మూడు లక్షల రూపాయలు అందించేందుకు లబ్ధిదారులను త్వరలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకు చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి ఫొటో జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీతో పాటు వట్టిమర్తి, వనిపాకల, తాళ్ళవెల్లెంల, ఉరుమడ్ల, నేరడ, ఎలికట్టె గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎంపీపీ కొలను సునిత, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కర్నాటి ఉప్పల వెంకట్‌రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, జనగాం నర్సింహగౌడ్, పొన్నం లక్ష్మయ్య, మేడి రాజు, ఎస్‌కె.మోసీన్, చెర్కుపల్లి శశిరేఖ పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



చండూరు : ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత

నల్లగొండ రూరల్ : చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపవర్‌వైజర్ యాదమ్మ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్లగొండ మండలంలోని దోమలపల్లిలో గర్భిణులకు, బాలింతలకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం రసాయన అవశేషాలు లేని పండ్లు, కూరగాయలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేంద్రచారి, లక్ష్మి, అంజమ్మ, లలిత, రాణి, మంజుల, వనజ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత అన్నారు. మంగళవారం చండూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా తల్లులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొలకలు, రాగి జావ, క్యారెట్, పుదీనా, నిమ్మ, పండ్లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు సునిత, కేదారి, మణెమ్మ, విజయ నిర్మల, ఆస్మాబేగం, జగదీశ్వరి పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని వెంకెపల్లి, కుదభాక్షపల్లి గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. వంటల పోటీలు, సీమంతాలు, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మిర్యాల పద్మ, సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మగిరీష్, పంచాయతీ కార్యదర్శి దూద్యానాయక్, ప్రధానోపాధ్యాయురాలు శారద, అంగన్‌వాడీ టీచర్లు సునీత, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కనగల్ : మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను బుధవారం ఎంపీటీసీ పులకరం అండాలువెంకటేశం ప్రారంభించారు. ఉప సర్పంచ్ జోగు సురేందర్, మాజీ సర్పంచ్ పులకరం క్షేత్రయ్య, చాడ లింగయ్య, పులకరం అశోక్, వనం శ్రవణ్, దామోదర్, అంజయ్య, మల్లేష్, హరిచంద్ర, కుమార్, లింగయ్య, రవి, వెంకటేశం, ప్రసాద్, లింగయ్య, ఉషయ్య, వినోద్, రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి సన్మానం

మర్రిగూడ : నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్‌ను మంగళవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, సంపంగి సుధాకర్, వెంకటేష్, శ్రీధర్, నజీర్, సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మర్రిగూడ : విద్యుదాఘాతానికి గురై ఎద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని కమ్మగూడ పరిధి భోజ్యతండాలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత రైతు ముడావత్ శ్రీను తెలిపిన వివరాల ప్రకారం..ఎద్దును పశువుల పాకలో కట్టివేయగా తాడు తెంపుకుని మేత కోసం వెళ్తూ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగకు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతిచెందినట్లు తెలిపారు. మృతిచెందిన ఎద్దు విలువ రూ.లక్ష ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు శ్రీను కోరారు.

పేస్కేల్ వర్తింపజేయాలని ఎమ్మెల్యేకు వినతి



వినతి పత్రం అందజేస్తున్న ఉపాధిహామీ సిబ్బంది

మునుగోడు : సెర్ప్ ఉద్యోగుల మాదిరిగా ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న తమకు కూడా పేస్కేల్ వర్తింపజేసేలా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మునుగోడులో ఉపాధిహామీ సిబ్బంది వినతి పత్రం అందించారు. తమకు చాలీచాలని వేతనాలు ఇస్తుండడంతో కుటుంబాలు గడవడం లేదని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో ఉపాధిహామీ జేఏసీ నాయకులు గుంటుక వెంకటేషం, కేవీ.రమణ, రఫీ, శ్రీనయ్య, నాగరాజు, రమేష్, నియోజకవర్గంలోని ఉపాధిహామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోషకాహార కిట్ అందజేత



న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్

కేతేపల్లి : పోషకాలతో కూడిన ఆయుష్ మందులు వాడడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించడంతోపాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందించుకునేందుకు వీలవుతుందని ఆమనగల్లు ప్రభుత్వ హోమియోపతి ఆస్పత్రి వైద్యురాలు భవాని అన్నారు. మండలంలోని భీమారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయుష్ ఆధ్వర్యంలో మంగళవారం న్యూట్రిషన్ కిట్లు, రాగి లడ్డూలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎదిగే పిల్లలు ప్రతిరోజు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, పాఠశాల హెచ్‌ఎం బి.శైలజ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం జీవితం సమాజానికి అంకితం



బహుమతులు పొందిన క్రీడాకారులతో పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి తదితరులు

నల్లగొండ టౌన్ : మల్లు స్వరాజ్యం జీవితమంతా సమాజానికి అంకితం చేశారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ అన్నారు. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ జీవితమంతా ప్రజాపోరాటాలకు, కష్టజీవుల కోసం పనిచేసిందని అన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పంతులు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లు నాగార్జున్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, పి.నర్సిరెడ్డి, తిరుపతయ్య, రాజ్‌కుమార్, సీఐ ఆదిరెడ్డి, ప్రభాకర్, గండూరి శ్రీనివాస్, శేఖర్, హేమంత్, ఉపేందర్‌స్వామి, జనార్దన్, దామోదర్, మురళి, కిరణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



నకిరేకల్ : పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ఎంపీపీ శ్రీదేవి-గంగాధర్‌రావు దంపతులు

నకిరేకల్ : మండలంలోని నోముల, ఓగోడు, కడపర్తి గ్రామాల జెడ్పీ హైస్కూళ్లలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు దంపతులు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సామ మల్లమ్మ, లోడె సాగర్, నాయకులు చింతల శ్రీను యాదవ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కనగల్ : పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న గ్రామీణ సుశృత వైద్యుల సంఘం సభ్యులు

కనగల్ : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు మంగళవారం గ్రామీణ సుశృత వైద్యుల సంఘం సభ్యులు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు నకిరేకంటి యాదగిరిగౌడ్ మాట్లాడుతూ 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.2016 అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనమైత్రి ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల, గాదె నర్సింహ, "దశరథ, కృష్ణమాచారి, కారింగు జానయ్య, జాజుల కృష్ణయ్య, పాఠశాల హెచ్‌ఎం శేఖర్, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సాజిద్ అలీ పాల్గొన్నారు.



శాలిగౌరారం : పరీక్ష సామగ్రి అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శాలిగౌరారం : మండలంలోని గురుజాల గ్రామ మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి తన కుమారుడు పవన్‌కుమార్‌రెడ్డి జ్ఞాపకార్థం పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పరీక్ష సామగ్రి అందజేశారు. వల్లాల ప్రభుత్వ మోడల్‌స్కూల్, వల్లాల, అడ్లూరు, ఆకారం, భైరవునిబండ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లోని 200 మంది ఎస్సెస్సీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, భైరవునిబండ సర్పంచ్ దండ రేణుకఅశోక్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ జిల్లా ప్రతినిధి గంట అంజిరెడ్డి, అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రతినిధులు బచ్చు ఆంజనేయులు, మారోజు వెంకటాచారి, ఆకవరం అశోకాచారి, వావిలాల రామలింగయ్యశర్మ, దునుక వెంకన్న, రాంమూర్తి, శ్రీనివాసులు, కర్ణాకర్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాలు ప్రారంభం

శాలిగౌరారం : మండలంలోని అంబారిపేట గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ బీరం శోభానర్సిరెడ్డి, మండల వైద్యాధికారి వెంకన్న మంగళవారం ప్రారంభించారు. ఉప సర్పంచ్ మెలుగూరి యాదయ్య, వార్డు మెంబర్లు నోముల రేణుకక్రాంతి, మెలుగూరి వీరయ్య, పబ్బు కనకమ్మ, పంచాయతీ కార్యదర్శి వేమారెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ మండల నాయకులు నారగోని వీరయ్య, గర్దాసు లింగయ్య, మాగి రవి, మాద నర్సింహ, లింగాల శేఖర్, మెలుగూరి నర్సింహ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : మండలంలోని చర్లగౌరారం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, సర్పంచ్ చింతల యాదగిరి, ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, చింతల బ్రహ్మయ్య, గుండెబోయిన ఉపేందర్, నాగరాజు, విజయ్, విగ్నేశ్వరి, అశ్విని, అలివేలు, యాదయ్య, లక్ష్మయ్య, అంజయ్య, శంకర్, దశరథరెడ్డి, మల్లికార్జున్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్తంభాన్ని తొలగించరూ..

మర్రిగూడ : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి బస్టాండ్ సమీపంలో గల విద్యుత్ స్తంభం రహదారి పక్కనే ఉంది. దీంతో వాహనదారులు ప్రయాణిస్తున్న సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ స్తంభానికి ఎలాంటి విద్యుత్ సరఫరా కనెక్షన్ కూడా లేదు. వీధి దీపం మాత్రం అమర్చారు. గతంలో ఈ స్తంభాన్ని కారు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. స్తంభం సమీపంలో ట్రాక్టర్ నిలపడంతో మరో ద్విచక్ర వాహనదారుడు సైతం గాయాలపాలయ్యాడు. స్తంభాన్ని తొలగించకుండా అలాగే ఉంచడంతో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



రోడ్డు వెంట ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

దేశంలో నియంత పాలన సాగుతోంది



ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షలో మాట్లాడుతున్న దైద రవీందర్

నకిరేకల్ : దేశంలో తీవ్ర నిర్బంధ, నియంత పాలన సాగుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో దైద రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందన్నారు. అప్పటివరకు కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, ముద్దం విజయ్, నూకల రఘునందన్‌రెడ్డి, అల్లి అంజన్‌యాదవ్, రెడ్డిపల్లి స్వామి, కందగట్ల వాసు, ఎండీ యుసఫ్, చెనగాని రాజశేఖర్, అబ్దుల్ మాజీద్, గోగుల శ్రీరాములు, మహేష్, చెరుపల్లి సైదులు, పశుపతి, రఘుపతి, వంటిపాక సతీష్, పందిరి సతీష్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

నల్లగొండ టౌన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన నల్లగొండ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసీ, రైల్వే, బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ దేశ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న పేపర్ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తోపాటు సభ్యులను తొలగించాలన్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నుంచి సీపీఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు నియోజవర్గ స్థాయిలో ప్రచార జాతాలు, పాదయాత్రలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పబ్బు వీరస్వామి, సత్యనారాయణ, రమేష్, లెనిన్, ముత్యాలు, విగ్నేష్, నేతి యాదగిరి, కేఎస్‌రెడ్డి, కౌసల్య, పాండరి, మదార్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల



శాబ్దుల్లాపురం పాఠశాలపై మొలిచిన మర్రిచెట్టు

కనగల్ : మండలంలోని శాబ్దుల్లాపురం ప్రాథమిక పాఠశాల భవనంపై మర్రిచెట్టు మొలిచి ఏళ్లు గడుస్తున్నా దాన్ని తొలగించేవారు లేకుండా పోయారు. దీంతో పాఠశాల స్లాబు, గోడలకు చెట్టు వేర్లు వెళ్లి గోడ కూలిపోయే దశకు చేరుకుందని చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల భవనం నిర్మించి 15 ఏళ్లు కాకముందే గోడలు, స్లాబు పెచ్చులూడి తరగతి గదుల్లో పడుతుండడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. వర్షం వస్తే నీరు నిలిచి గోడలకు పూర్తిగా ఇమ్ము వస్తోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



పాఠశాల నిర్మించి 15 ఏళ్లు గడవక ముందే శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాలపై మొలిచిన మర్రిచెట్టును తొలగించి, స్లాబు పై నీళ్లు నిలవకుండా మరమ్మతులు చేపట్టాలి. ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందో అని చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

– కారింగు నాగయ్య, శాబ్దుల్లాపురం

వడగండ్లకు దెబ్బతిన్న పంటల పరిశీలన

కనగల్ : ఇటీవల కనగల్ మండలంలోని కురంపల్లి, రాంచంద్రపురం, లింగాలగూడెం, పాపాట్లబావి గ్రామాల్లో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి బెజవాడ అమరేందర్‌గౌడ్, ఏఈఓలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ 330 ఎకరాల్లో 20 శాతం నుంచి 30 శాతం మేర వరి పంట దెబ్బతిన్నదని అన్నారు. నివేదికను జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు విజయలక్ష్మి, గౌతమి, సర్పంచ్ తలారి కరుణశ్రీరవీందర్, ఎంపీటీసీ తలారి జగాల్, ఆయా గ్రామాల రైతులు నంద్యాల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి చేను పరిశీలిస్తున్న ఏఓ అమరేందర్‌గౌడ్